# కొత్తతరం



రవీంద్ర, భారతి దంపతుల ముఖాల్లో ఆనందం తొణికిసలాడింది. సీటు సంగతి తేలేవరకూ ఆ యిద్దరి లోనూ ఆందోళన!

ఆ దంపతుల ఆనందానిక్కారణం చంటికి మెడిసిన్ లోనో, ఇంజనీరింగ్‌లోనో కాదు సీటు వచ్చింది. కాన్వెంట్లో!!

రవీంద్ర, భారతి దంపతుల ఏకైక సంతానం చంటి. పూర్తిపేరు మాత్రం ఫణీంద్ర సత్యశాయి వీర వెంకట నాగసూర్య రమణ.

చంటికి కాన్వెంట్ సీటు సంపాయించేసరికి రవీంద్రకి తాతలు దిగి వచ్చారు. తల ప్రాణం తోకకి వచ్చేసింది.

ఎడ్మిషన్ టైములో రెండు వేలు డొనేషన్ చెల్లించుకున్నాడు. సీటు వచ్చింది. నెలనెలా యాభై రూపాయల ఫీజు.

రోజూ ఓ బస్తాడు పుస్తకాలతో కాన్వెంట్‌కి వెళ్ళి వస్తున్నాడు చంటి. చంటిని కాన్వెంట్లో వేసిన మర్నాటి నుంచీ వాడి చేత హోం వర్క్ చేయించడంలో రవీంద్ర, యూనిఫాం - టిఫిన్ బాక్స్ సమకూర్చడంలో భారతి తల మునకలయ్యేవారు.

***

విరామం లేని కాల ప్రవాహంలో చూస్తూ చూస్తుండగానే సంవత్సరం కలిసిపోయింది. చంటికి పరీక్షల టైము వచ్చింది.

రవీంద్ర, భారతి రోజులో ఎక్కువ కాలం చంటికి చదువు చెప్పడంలోనే గడుపుతున్నారు. శ్రేయిమకి మించిన సిలబస్‌ని వాడికి ఇంజెక్ట్ చెయ్యడానికి ఆ యిద్దరూ వ్యర్థప్రయత్నం చేస్తున్నారు. వాడి పసి మెదడు తట్టుకోలేని సిలబస్ వాడిది.

పరీక్షల్లో చంటికి తొంభై శాతం రావాలని ఆ ఇద్దరి కోరిక.

లెక్కల్లో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు వున్నాయి. సిలబస్‌లో వున్న లెక్కలన్నీ చంటి చేత చేయించారు. పరీక్షకి పంపించారు.

కొశ్చన్ పేపరు తీసుకుని, వచ్చిన లెక్కలన్నీ చేశాడు చంటి. ఏభై మార్కుల్లోనూ ఓ యిరవై మార్కులకి తను చేసినవి రాలేదని వదలి పెట్టేశాడు.

ముఖం వేలాడేసుకుని యింటికి వచ్చేడు. తల్లీ తండ్రీ ఏమంటారోనని లోపల్లోపల భయంగా వుంది చంటికి.

"ఒక టి.వి. ఖరీదు అయిదువేల రూపాయలు. ఒక వి.సి.ఆర్. ఖరీదు పది వేల రూపాయలు. ఒక టేప్ రికార్డరు ఖరీదు రెండు వేలు. ఈ మూడూ కొనుగోలు చెయ్యడానికి ఎన్ని రూపాయలు కావాలి?"

"ఒక టి.వి. వెల మూడు వేల రూపాయలు మూడు టి.వి.ల వెల ఎంత?"

"నువ్ చేసినవే కదురా. ఎందుకని వదలిపెట్టేశావు?" కోపంగా అడిగాడు రవీంద్ర.

"అవుటాఫ్ సిలబస్ డాడీ. ఎలక్ట్రానిక్స్‌లో ప్రశ్న లిస్తే మేం ఎట్లా ఆన్సర్ చెయ్యగలం?" అనడిగాడు చంటి.

రవీంద్ర నోటి వెంట మాట రాలేదు, కొత్త తరం చదువును చూస్తుంటే!

— గోపరాజు రాధాకృష్ణ


త్వరితంగా, పొదుపుగా వంట
చేయాలంటే తెలివైన యిల్లాలు
నిశ్చయంగా ఎన్నుకునేది
ఇదొక్కటే !




శ్రీ సీత ™

స్టెయిన్‌లెస్ స్టీలు ఎల్.పి.జి. స్టవ్

IS 4246






10సంవత్సరాలు పూచీ.

★ ఏ.ఐ.ఎస్.ఐ. 304-20 ఎస్ డబ్ల్యూ.జీ. సేలం స్టెయిన్‌లెస్‌తో చేసింది.

★ ఎక్కువ ఇందనం పొదుపుకోసం హై - టెక్ ఇత్తడి బర్నర్లు

★ వీడదీయగల స్పిల్ ట్రేలు

★ వాడుకోను, శుభ్రపరచను సులభం.

మార్కెట్‌దారులు -

మహావీర్ ఏజెన్సీస్

4-1-938, తిలక్ రోడ్, సూర్య సినిమా ఎదురుగా

హైదరాబాద్ - 500 001. ఫోన్ :235856/237876

Shree